క్లుప్తంగా

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులు

నంద్యాల(న్యూటౌన్): రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో నంద్యాల జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారని జిల్లా స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహాన్, ఫైక్ నూర్‌బాషా సోమవారం తెలిపారు. వారు మాట్లాడుతూ ఈనెల 15న తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో నంద్యాలకు చెందిన విద్యార్థులు ఆరెంజ్ బెల్ట్ విభాగంలో కటా, కుమితే విభాగంలో కేఎండీ అహాన్ బంగారు పతకం, 7, 8, 9 సంవత్సరాల కటా అండ్ కమిటీ విభాగంలో ఆరెంజ్ బెల్ట్ మహమ్మద్ మతీన్, నానివర్ధన్, ఆరీఫ్‌బాషా, జూనై, జాకీవుల్లా, దుర్గా విజ్ఞయన్ వరుసగా బంగారు, వెండి, కాంస్య పతకాలు, 8 సంవత్సరాల ఆరెంజ్ బెల్ట్ విభాగంలో సంయుక్త కాంస్య, వెండి పతకాలు, 9 సంవత్సరాల బ్లాక్ బెల్ట్ విభాగంలో ఫైజునుల్లా బంగారు, వెండి పతకాలు, 12 సంవత్సరాల ఎల్లో బెల్ట్ విభాగంలో దినేష్, సాయి బంగారు, వెండి పతకాలు సాధించారని చెప్పారు. తిరుపతి జిల్లా ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం విద్యార్థులకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారని వివరించారు.

19న మండల సర్వసభ్య సమావేశం

రుద్రవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 19వ తేదీన ఎంపీపీ బాలస్వామి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీఓ మధుసూధన రెడ్డి సోమవారం తెలిపారు. సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు,సర్పంచులు,జెడ్పీటీసీ,కో ఆప్షన్ సభ్యులు,వివిధ శాఖల అధికారులు హాజరవ్వాలని కోరారు.

సీసీరోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న పీఆర్ డీఈ లక్ష్మీనరసింహ

దొర్నిపాడు: స్థానిక ఎస్సీ, బీసీ కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.34లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయని పంచాయతీరాజ్ డీఈ లక్ష్మీనరసింహ తెలిపారు. సోమవారం పనులను పరిశీలించి ఆయన మాట్లాడుతూ.. కేవలం రెండు వారాల్లోనే సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేయడంతో కాంట్రాక్టర్ నజీర్‌ను అభినందించారు. ఎన్నో ఏళ్లుగా రోడ్డు లేక అవస్థలు పడుతున్న కాలనీ వాసులు ప్రస్తుతం రోడ్డు వేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. పీఆర్ ఏఈఈ కొండారెడ్డి ఉన్నారు.

విజయవంతం చేయండి

నంద్యాల(న్యూటౌన్):ఎస్టీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యోగుల అరియర్స్, ఉద్యోగ ఉపాధ్యాయుల జీతాలు, కరువు భత్యం తదితర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20, 21 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే దీక్షలను విజయవంతం చేయాలని ఎస్టీయూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజాం బేగ్, చంద్రశేఖర్, గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ బీమా ఖాతాల నుంచి రుణాలకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ రుణాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాగేంద్రకుమార్, చంద్రశేఖర్, సుబ్బయ్య, పురుషోత్తమరెడ్డి, సురేష్, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

20న అసెంబ్లీ స్థాయి షటిల్ పోటీలు

నంద్యాల(న్యూటౌన్): ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు పట్టణంలోని విద్యుత్ శాఖ క్రీడా మైదానంలో అసెంబ్లీ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఫ్రెండ్స్ షటిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 17వ చాలెంజ్‌కప్-2023 నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం పోటీలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ విజయ దశమి పండుగను పురస్కరించుకొని విద్యుత్ శాఖ ఈఈ కేవీ రమణారెడ్డి సహకారంతో పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20న సాయంత్రం 60ప్లస్, 21న 20ప్లస్, 40ప్లస్, 22న 30ప్లస్, 50ప్లస్ విభాగాల పోటీలు జరుగుతాయని చెప్పారు. విజేతలకు వరుసగా.. రూ.4వేలు, రూ.3వేలు, రూ.2వేలు, రూ.వెయ్యి అందజేస్తామని వివరించారు. ఔట్ డోర్ క్రీడాకారులు మాత్రమే పోటీల్లో పాల్గొనాలని, ఈనెల 19 లోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

శస్త్ర చికిత్సల్లో అనస్తీషియా వైద్యుల పాత్ర కీలకం

నంద్యాల టౌన్ : శస్త్ర చికిత్సల్లో అనస్తీషియా వైద్యుల పాత్ర కీలకమని నంద్యాల సర్వజన ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ రాజశేఖర్ తెలిపారు. సోమవారం అనస్తీషియా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మత్తు మందు కారణంగా రోగికి చికిత్స సులువుగా చేసేందుకు వీలవుతుందని చెప్పారు. డాక్టర్లు ద్వారకానాథ్, మదన్, శ్రీనివాసులు, మహబూబ్ బాషా, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం



అంగన్‌వాడీ పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ రవిచంద్రారెడ్డి.



ముత్యాలపాడులో ఓపీ నమోదు చేయించుకుంటున్న గ్రామస్తులు

నంద్యాల టౌన్: ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎన్‌జీఓ కాలనీ, హరిజనవాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. శిబిరం నిర్వహణపై అధికారులకు సూచనలు, సలహాలు అందజేశారు. ఇప్పటి వరకు మూడు లేదా నాలుగు వార్డులకు కలిపి వైద్య శిబిరం నిర్వహించామని, ఇకపై ప్రతి వార్డుకు ప్రత్యేకంగా వైద్యం శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దేశం సులోచన, ఎస్‌ఎండీ తమీమ్ పాల్గొన్నారు. ఎన్జీవో కాలనీలో జరిగిన వైద్య శిబిరంలో 530 మందికి వైద్యం అందించామని, వారిలో 25 మందిని మెరుగైన చికిత్స కోసం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్‌కు రెఫర్ చేశామని వైద్యాధికారి చంద్రకాంత్ తెలిపారు. హరిజనవాడ ఆరోగ్య కేంద్రంలో జరిగిన వైద్య శిబిరంలో 390 మందికి వైద్యం అందించామని వారిలో పది మందిని మెరుగైన చికిత్స కోసం ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్‌కు రెఫర్ చేశామని వైద్యాధికారి సభాబేగం తెలిపారు.

533 మందికి వైద్య పరీక్షలు

శిరివెళ్ల: జీనేపల్లెలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో స్పెషలిస్టు వైద్యులు 533 మందికి వివిధ వైద్య పరీక్షలు చేశారు. వీరిలో 12 మందిని ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్లు పౌష్టికాహార స్టాల్ ఏర్పాటు చేశారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగేంద్ర, సర్పంచులు రఘునాథరెడ్డి, తలారి సుబ్బలక్ష్మమ్మ, గ్రామ పెద్దలు సుబ్బరాయుడు, లాయర్ సుబ్బయ్య, లోకేశ్వరరావు, సీహెచ్‌ఓ నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

చాగలమర్రి: ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.కుమారరెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషు రమేష్, సర్పంచ్ శంకరమ్మ బాయి తెలిపారు. సోమవారం వైద్యాధికారి షేక్.ఇమ్రాన్, ఎంపీడీఓ మహబూబ్ దౌలా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సురక్ష వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.శిబిరంలో స్త్రీ వ్యాధి వైద్య నిపుణులు రాధిక జ్యోతి, గుండె సంబధిత వైద్య నిపుణులు శబరీష్, ఫిజీషియన్లు షేక్ ఇమ్రాన్, తస్లీమా సుల్తానా, కంటి వైద్య సహాయకురాలు సౌజన్య వైద్య సేవలు అందించారు. సుమారు 609 మంది ఓపీ నమోదు చేసుకోగా 121 మంది కంటి వైద్య సేవలు పొందారు. సుమారు 255 మందికి రక్త పరీక్షలు నిర్వహించారని టీం-1 వైద్యులు షేక్.ఇమ్రాన్ తెలిపారు. అలాగే 18 మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రికి సిఫారసు చేశామన్నారు. అంతేకాకుండా సుమారు 18 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశామన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు.



వైద్య పరీక్షలు చేస్తున్న ఉదయ సంధ్య



జీనేపల్లెలో ఈసీజీ తీస్తున్న డాక్టర్

నంద్యాల(అర్బన్): మండలంలోని మిట్నాల గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన ఆరోగ్య శిబిరానికి మిట్నాల, గుంతనాల, ఏ.శివరాంపురం, బి.శివరాంపురం, రామ్మూర్తి కొట్టాల తదితర గ్రామాలకు చెందిన 525 మంది ప్రజలు ఓపీ నమోదు చేసుకున్నారు. వైద్యులు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. న్యూరాలజిస్ట్ డాక్టర్ ఉదయసంధ్యా, కంటి వైద్య నిపుణులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మిట్నాల గ్రామ సర్పంచ్ ఇప్పల రాజశేఖర్‌రెడ్డి, ఈఓఆర్‌డీ మహీధర్‌రెడ్డి, వీఆర్‌ఓ మాధవ, పీఎస్ విజయలక్ష్మీ, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు చిన్న తిరుపతిరెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మధుమేహం ఉందని చెప్పారు



కొంత కాలం నుంచి నీరసంగా ఉంది. వృద్ధాప్యం వల్ల శరీరం సహకరించక అలా అనిపిస్తుందేమనని అనుకునేవాడిని. జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వేలో నాకు వైద్య పరీక్షలు చేసి షుగర్ లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్య శిబిరానికి వచ్చి మరిన్ని వైద్య పరీక్షలు చేయించుకుని మందులు తీసుకోవాలని చెప్పారు. ఈ రోజు వైద్య శిబిరానికి వస్తే అన్నీ రకాల పరీక్షలు చేసి మధుమేహం వచ్చిందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించి ఉచితంగా మందులు కూడా అందజేశారు.

– రాంభూపాల్ రెడ్డి, విశ్వనగర్

రాష్ట్ర స్థాయి చెస్ క్రీడాకారుల ఎంపిక

నంద్యాల(న్యూటౌన్): ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ స్కూల్ ఓపెన్ అండర్-6, 8, 10, 12, 14, 16 బాల బాలికలను ఎంపిక చేసినట్లు నంద్యాల జిల్లా చెస్ సంఘం టోర్నమెంట్ డైరెక్టర్ రామసుబ్బారెడ్డి, అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తెలిపారు. స్థానిక వివేకానంద ఆడిటోరియంలో సోమవారం ఎంపిక పోటీలు నిర్వహించి ప్రతిభా క్రీడాకారులను ఎంపిక చేశామన్నారు. అండర్-6లో జాషువా, మంగనూస్, సాయి హర్షిత, అండర్-18లో బండ్ల పనీత్, షారూన్ బ్లెస్సీ, అండర్-10లో హర్షిత, గుణశ్రీ, అండర్-12లో లక్షిత్, కటారి సజోష్న, అండర్-14లో హర్షవర్ధన్, ఎక్కల శరణ్య, అండర్-16లో శాలిన్, అమూల్యలు విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డాక్టర్ రామకృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, కర్నూలు చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవింద్ జియర్, కౌన్సిలర్ సోమశేఖర్‌రెడ్డి పాల్గొని విజేతలకు ట్రోఫీలు, జ్ఞాపికలు, పతకాలు అందజేశారు.

సామర్థ్యానికి మించిన అంచనాలతో ఒత్తిడి

నంద్యాల(న్యూటౌన్): చదువుల్లో ఒత్తిడి సహజమేనని, సామర్థ్యానికి మించిన అంచనాలు విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని కలిగిస్తాయని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ గౌతమ్‌రెడ్డి తెలిపారు. స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో నారాయణ జూనియర్ కళాశాలలో సోమవారం మానసిక ఒత్తిళ్లు-పరిష్కారం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సంస్థ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో డాక్టర్ గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే ఒడి దుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా పిల్లలకు చిరుప్రాయం నుంచే అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, సంస్థ ఏజీఎం అంజన్‌కుమార్‌రెడ్డి, డీవీ సుబ్బయ్య, మహబూబ్‌బాషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ నగర్ అభివృద్ధికి కృషి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల(సిటీ): పట్టణంలోని వైఎస్సార్‌నగర్‌కు ప్రత్యేకత ఉందని, కాలనీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి తెలిపారు. 38వ వార్డు వైఎస్సార్ నగర్‌లో రూ.40లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్లను ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు సోమవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రతి రోజూ అభివృద్ధి పనులను ప్రారంభిస్తుండటం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలు కేవలం రెండు, మూడు రోడ్లు వేసి అదే అభివృద్ధి అని మురిసిపోయారన్నారు. నేడు పట్టణంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసి పట్టణ రూపు రేఖలు మార్చుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నిసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, కౌన్సిలర్ తూర్పునాటి సావిత్రమ్మ, వార్డు ఇన్‌చార్జ్ టీవీ రమణ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, పున్నా శేషయ్య, జాకీర్ హుసేన్, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు, కోఆప్షన్ సభ్యుడు సలాముల్లా, నాయకులు రహంతుల్లా, పార్థుడు, దండే సుధాకర్,సోమశేఖర్,శివ, బాబురావు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం



మాట్లాడుతున్న పీడీ శ్రీధర్‌రెడ్డి

నంద్యాల(న్యూటౌన్): బాల్య వివాహాలను అరికట్టేందుకు వైకేపీ సిబ్బంది జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య గ్రామ సంఘాలు, వీఓఏలు, మహిళలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి సూచించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ బా ల్య వివాహ రహిత భారత దేశంగా తీర్చిదిద్దాలన్నా రు. అలాగే రక్త హీనత తక్కువ ఉన్న పిల్లల పట్ల శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు.బడి ఈడు పిల్లలను బడిలో ఉండాలని, పిల్లలు బయట తిరగరాదన్నారు. అనంతరం మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. డీపీఎం ఐ బీ డి.దానం,డీపీఎం, సీసీలు ఎల్లయ్య పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: బాల్య వివాహాలు చిన్నారుల భవితకు అడ్డంకులుగా మారుతాయని మెప్మా సీఓ వెంకటసుబ్బయ్య అన్నారు. బాల్య వివాహాలు నిషేధచట్టంపై సోమవారం మెప్మా ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చేసుకున్న వారితో పాటు సహకరించిన వారికి శిక్ష తప్పదన్నారు.

దొర్నిపాడు: తల్లిదండ్రులు బాలికలను ఉన్నత చదువులు చదివించాలని, 18 ఏళ్ల నిండకుండా వివాహాలు జరిపిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటా మని ఈఓపీఆర్డీ శ్రీనివాసులు తెలిపారు. సోమవా రం మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు.ఆయన మాట్లాడుతూ అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 ఏళ్ల పూర్తయిన తరువాతే వివాహాలు జరిపించాలని సూచించారు. సర్పంచులు శివరామిరెడ్డి, మాధవీలత, కార్యదర్శులు సుమిత్ర, శ్రీనివాసులు, ఉశేని పాల్గొన్నారు.

చాగలమర్రి : బాల్య వివాహల నిర్మూలన ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ పిలుపునిచ్చారు. సోమవారం ముత్యాలపాడు-1 సచివాలయ ఆవరణలో బాల్య వివాహల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టం ప్రకారం నేరమన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, సర్పంచ్ శంకరమ్మబాయి, ఉప సర్పంచ్ ఓబులేసు పాల్గొన్నారు.


నంద్యాల(అర్బన్): బాల్య వివాహ రహిత దేశ నిర్మాణానికి కృషి చేద్దామని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల పిలుపునిచ్చారు. బాల వివాహాల నిర్మూలనకు కృషి చేస్తామంటూ సోమవారం రాత్రి వరల్డ్ విజన్ ప్రాజెక్ట్, మదర్‌సొసైటీ, బర్డ్స్ సొసైటీ ఆధ్వర్యంలో బాలికలు సంజీవనగర్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి క్యాండిల్ లైట్లు వెలిగించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీడీపీఓ చంద్రకళ, డీఎస్పీ మహేశ్వరరెడ్డి, ట్రాఫిక్ సీఐ ఇస్మాయిల్, వెంకటరావు, వరల్డ్ విజన్ పీఓ తిరుపతిరావు, మదర్ సొసైటీ సీఈఓ రామారావు, బర్డ్స్ జిల్లా కో ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం బాల్య వివాహాలకు సంబంధించిన పత్రాలను సీడీపీఓకు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు అందజేశారు.



కాళికాంబ ఆలయంలో బాలాత్రిపుర సుందరి దేవిగా అమ్మవారు



ప్రత్యేక అలంకారంలో వాసవీ మాత



ఆళ్లగడ్డలో అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు



శిరివెళ్లలో వైష్ణవీ దేవిగా వాసవీ మాత



కోదండ రామాలయంలో గాయత్రిదేవిగా అమ్మవారు

అన్నపూర్ణా దేవీ.. ఆశీర్వదించమ్మా!

నంద్యాల(వ్యవసాయం): దశరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని రెండవ రోజైన సోమవారం పట్టణంలోని పలు దేవాలయాల్లో ఉదయం నుంచి గణపతిపూజలు, పుణ్యాహవాచనం, నవగ్రహ, రాహుకాల పూజలు, కంకణధారణ, స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు, పూలంగిసేవ, లలితా సహస్రనామాలు, వేదపారాయణలు, హోమాలు, గోపూజ నిర్వహించారు. సాయంత్రం ప్రదోష కాల పూజల అనంతరం ప్రత్యేక మండపాల్లో బాలాత్రిపుర సుందరి, శ్రీబ్రహ్మచారిణి, శ్రీ చంద్రఘంట, అన్నపూర్ణదేవి, శ్రీకాశీవిశాలాక్షిదేవి అలంకారంలో అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు.

ఆళ్లగడ్డ: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన సోమవారం శ్రీమత్కన్యకా పరమేశ్వరీ దేవీ అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులను కనువిందు చేశారు. తెల్లవారు జామునుంచే అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం సర్వతోభద్ర హోమం,కుంకుమ పూజలు జరిపించారు. సాయంత్రం వాసవీమాతను అన్నపూర్ణదేవీగా అలకరించి ప్రత్యేక మండపంలో కొలువుంచి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

దొర్నిపాడు: మండల కేంద్రంలో శ్రీకన్యకా పరమేశ్వరిదేవి సోమవారం అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిఇచ్చారు. ఉభయదారులుగా రమేష్‌బాబు, సరళ దంపతులు వ్యవహరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రామసుబ్బయ్య ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

శిరివెళ్ల: దేవీ శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం అమ్మవారు వైష్ణవీ దేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక అమ్మవారిశాలలో రాచమడుగు సతీష్, కటకం ప్రసాదు దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వంకదార ఈశ్వరయ్య, కార్యదర్శులు నాగేళ్ల నాగరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

రుద్రవరం: స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు సోమవారం గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు ఆర్యవైశ్య సంఘం సభ్యులు అమ్మవారిని గాయత్రీ దేవిగా అలంకరించి మండపంలో కొలువు దీర్చారు. స్థానికులతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు.

ఉయ్యాలవాడ: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెండవ రోజు ఇంజేడులో చౌడేశ్వరి దేవి గాయత్రీమాతగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అనంతయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో వెలసిన కన్యకాపరమేశ్వరి దేవి సోమవారం రాత్రి శ్రీకామాక్షిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు బనగానపల్లె రవికుమార్ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ముడియం నరసింహారావు, ఉపాధ్యక్షులు ముడియం కృష్ణమూర్తి, కార్యదర్శి ముడియం బాలకృష్ణ, ఉప కార్యదర్శి ముడియం మద్దిలేటయ్య, కోశాధికారి ముడియం మాధవ నరసింహయ్య పాల్గొన్నారు.




బాలాజీ కల్యాణ మండపంలో అన్నపూర్ణాదేవిగా..



బ్రహ్మానందీశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మచారిణి, శ్రీచంద్రఘంట అలకారంలో అమ్మవార్లు




సంజీవనగర్ రామాలయంలో శ్రీబ్రహ్మచారిణిగా దుర్గాదేవి



జగజ్జననీ ఆలయంలో రాహుకాల పూజల్లో పాల్గొన్న భక్తులు




షిర్డిసాయిబాబా ఆలయంలో బాలాత్రిపుర సుందరిదేవిగా..



అన్నపూర్ణాదేవి అలంకారంలో వాసవీ మాత



రుద్రవరంలో గాయత్రీ దేవిగా కన్యకాపరమేశ్వరి



ముత్యాలపాడులో కామాక్షిదేవి అలంకరణలో..



దొర్నిపాడులో అన్నపూర్ణా దేవిగా అమ్మవారు

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ఉయ్యాలవాడ: జగనన్నకు చెబుదాం, స్పందన సమస్యలపై వెంటనే స్పందించి అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో అధికారులు బాధ్యతగా పని చేయాలని తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. బోడెమ్మనూరు గ్రామానికి చెందిన రైతు నడిపి ఖాసీం 597 సర్వే నంబర్‌లో 1.97 ఎకరాల విస్తీర్ణంలో అదే గ్రామానికి చెందిన రైతు ఈశ్వరరెడ్డి నుండి పొలం కొనుగోలు చేశాడు. 2022 సంవత్సరం నుంచి పొలం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు వీఆర్‌ఓను పలుమార్లు సంప్రదించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. రూపనగుడి గ్రామానికి చెందిన ఓబులేస్ తనకున్న రెండు సెంట్ల స్థలంలో అదే గ్రామానికి చెందిన ఒక రైతు మూడు గజాల స్థలం ఆక్రమించుకున్నాడని న్యాయం చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ స్పష్టం చేశారు.

లేగదూడల సంరక్షణలో నిర్లక్ష్యం వద్దు

నంద్యాల(సెంట్రల్): లేగదూడలు ఆరోగ్యంగా ఉండాలంటే పుట్టిన వెంటనే పాడిరైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని నంద్యాల ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ...ఆగస్టు నుంచి అక్టోబరు వరకు ఆవులు, గేదెలు ఈనే కాలం కావున దూడలు పుట్టిన వెంటనే నోరు, ముక్కు రంధ్రాల నుంచి వచ్చే జిగురు పొరలను శుభ్రంగా తీసివేయాలని, దూడ పుట్టిన గంటలోపు జున్నుపాలు పట్టిస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. రోజుకు రెండు, మూడు సార్లు చొప్పున పుట్టిన మొదటి మూడు రోజులు జున్నుపాలు తాగించాలని, చూడి పశువులకు ముఖ్యంగా 7వ నెల నుంచే అదనంగా దాణా ఇవ్వాలని చెప్పారు. పాలు తాగలేని దూడలను తల్లి వద్ద తాగేటట్లు సహకరించడం, లేదంటే సీసాలో పోసి పాలపీక అమర్చి తాగించటం చేయాలన్నారు. ముఖ్యంగా దూడలకు సంభవించే వ్యాధుల బారి నుంచి రక్షించే 'అంటినాడీస్' జున్ను పాల ద్వారానే లభ్యమవుతుందని, ఈ పాలు తాగని దూడల్లో పారుడు వ్యాధులు, ఏలికపాములు తదితరాలు విజృంభిస్తాయని పేర్కొన్నారు. అలాగే ధనుర్వాతం రాకుండా టీటీ ఇంజక్షన్ చేయించాలి. పుట్టిన వెంటనే దూడ శరీరానికి రెండు అంగుళాల దూరంలో బొడ్డును నూలుదారంతో కట్టి కత్తిరించాలి. రోగనిరోధక శక్తి పెంచేందుకు విటమిన్-ఏ ఇంజక్షన్ వేయించాలని సూచించారు.

పేదల ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి



మహిళకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల (సిటీ): పేదల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి కోరారు. సోమవారం పట్టణంలోని 34వ వార్డు వీసీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వార్డు ఇన్‌చార్జ్ జాకీర్ హుసేన్‌తో కలిసి నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని స్థానికులకు వివరించి పథకాలకు సంబంధించిన బుక్ లెట్‌లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతను ఇంతకు ముందు పాలకులు ఇవ్వలేదన్నారు. ప్రతి గడపకు సంక్షేమాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేలును మరోసారి పొందాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమతరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, నంద్యాల ఒకటవ పట్టణ అధ్యక్షుడు పున్నా శేషయ్య, కౌన్సిలర్లు సాదిక్, కలాంబాషా, చంద్రశేఖర్, తబ్రేజ్, సమ్మద్, కోఆప్షన్ సభ్యుడు సలాముల్లా, నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, సోమశేఖర్ రెడ్డి, టీవీ రమణ, దేవనగర్ బాషా, అమృతరాజ్ , రహంతుల్లా, రంగస్వామి, షాకు బాయ్, ఇగ్బాల్, షబ్బీర్, ఆలీషా, పెద్దన్న, సుధాకర్, మాభాష (మెరిభా) కృష్ణారెడ్డి, శివాజీ, గద్దం వలి పాల్గొన్నారు.